LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామనాయుడు సంపుటి : 72 సంచిక : 25 22.6.2001 శుక్రవారం 14 పేజీలు వెల : రూ.2.00లు బాధ్యతాహిత : నెల్లూరు శ్రీరాములు

D.R. UTTHAMA DAYS INN

మీ వేసవి సెలవులకు ఉత్తమ నెలవు డి.ఆర్. ఉత్తమ

నెల్లూరుకు గర్వకారణంగా విరాజిల్లుతున్న డి.ఆర్. ఉత్తమ అందిస్తోంది

అద్భుతమైన, ఆకర్షణీయమైన ప్యాకేజి విడిది!

- మూడు రాత్రులు + నాలుగు రోజులకు కలిసి - రూ.2,500 + టాక్స్
- ఐదు రాత్రులు + ఆరు రోజులకు కలిసి - రూ.3,750 + టాక్స్

ఇద్దరికీ బఫెట్ లంచ్, బ్రేక్‌ఫాస్ట్ ఉచితం! మరెన్నో ఎన్నెన్నో రాయితీలు!!

Ph : 317777 - 10 Lines; Cell : 98481 70080; 98490 04565

బూరెలబుట్టలో పడబోతున్న బాబు!

తంతే బూరెల బుట్టలో పడినట్టుంది - చంద్రబాబు అదృష్టం. ఫెవికాల్ పూసి అతికించినంత గట్టిగా ముఖ్యమంత్రి కుర్చీకి అతుక్కపోయిన చంద్రబాబు ప్రభుత్వాన్ని కదలబారించడానికి ఎంతో కష్టపడి ప్రత్యేక తెలంగాణా ఉద్యమం రేగకొట్టాడు చంద్రశేఖరరావు. దానికి విశేష జన స్పందన లభించింది. అది చూసి ఈ దెబ్బతో చంద్రబాబు హతం అనుకున్నారంతా! ఆయన సైతం భయపడినట్లు స్పష్టంగా అర్థమైంది. మిన్ను విరిగి మీద పడినా చలించని చంద్రబాబు, తెలంగాణా ఉద్యమం ఉధృతం కాగానే ఆ జిల్లాలపై వరాల వర్షం కురిపించాడు;శంకు స్థాపనల కుంభవృష్టి సృష్టించాడు. నిజాం హయాం నుంచి నోటిమాటలుగా వుండిన ఇచ్చంపల్లి పథకానికి ఒక రాయి వేశాడు. ఇచ్చంపల్లి పథకానికి ఒక రాయి వేశాడంటే తాను తెలంగాణా అభివృద్ధిని అలక్ష్యం చేయడం లేదని జనాన్ని నమ్మించడానికి ఎంత తాపత్రయపడ్డాడో అర్థం చేసుకోవచ్చు. ఇచ్చంపల్లి అనగానే ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రక్క, పర్యావరణ పరిరక్షణకారులు మరొక ప్రక్క గయ్యిమని లేవడంతో, దానికి దిగువన దేవాదుల అనే గ్రామంలో పునాది లాంఛనం జరిపించాడు. ఆ వూరికి శంకుస్థాపన ఫలకం చేర్పించడానికి కలెక్టర్‌కు తలప్రాణం తోకకు వచ్చింది. అతి కష్టం మీద 500 ఇటుక రాళ్లు మాత్రం పంపారట. ఒక్క ఇంజ నీరు కూడా జన్మలో పాదం మోపని పుణ్యగ్రామం ఇది. సర్వే లేదు, అంచనా వ్యయం తెలియదు, నిర్మాణం డిజైన్ లేదు - కాని శంకుస్థాపన మాత్రం

కొరవ 8వ పేజీలో

అల్లు అరవింద్ ఉక్రోషం

జమీన్‌రైతుపై దాడికి అభిమానులను ఉసిగొల్పుతున్నారు!

ఆడలేక మద్దెల ఓడు అన్నారట వెనకటికెవరో! సినీనటుడు చిరంజీవి దుర్గతి అచ్చు అట్లనే వుంది. పరిటాల రవి చెర నుంచి తన ఇంటి స్థలం విడిపించుకోవడంలో వైఫల్యాన్ని వార్తగా ప్రచురించినందుకు చిరంజీవి, ఆయన బావమరిది అల్లు అరవింద్‌లు నిప్పుతొక్కిన కోతుల వలె ఎగిరెగిరి పడుతున్నారు; ఉక్రోషం ఆపుకోలేక ఉక్కిరిబిక్కిరౌతున్నారు.

ఈ వార్తపై తమకు క్షమాపణ చెప్పాలని అల్లు అరవింద్ నుంచి మాకు అందిన లీగల్ నోటీసు వివరం గతవారమే చెప్పాము. ఇదే నోటీసును ఇ-మెయిల్ ద్వారా కూడా పంపారాయన. దానికీ సమాధానం పంపాము. చిరంజీవి మీద ద్వేషంతోనో, లేక

కొరవ 8వ పేజీలో

చంద్రయాగంలో దున్నపోతు దానం

రాజకీయవాదులకున్నంత మూఢ విశ్వాసాలు మరెవ్వరిలోనూ కన్పించవు. ధీరేంద్ర బ్రహ్మచారులు, చంద్రస్వాములు ఇంద్రభోగాలను భవించడం వీరి చలువే! మన రాష్ట్రంలోనూ మర్రి చెన్నారెడ్డి ఎంత మూఢభక్తుడో అందరికీ తెలుసు. స్వర్గీయ ఎన్‌టిఆర్ శవపూజ చేసేవాడని, అర్ధరాత్రి పూట చీరకట్టుకొని గ్రహశాంతి యజ్ఞాలు జరిపేవాడని కథలు కథలుగా ప్రచారంలో వున్నాయి. హైదరాబాదు జూలో సాధు పులి వధ ఒక నేత జరిపినక్రుద్ర పూజకోసమేనని అనుమానం. మన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రం ఇటువంటి ఛాందసత్వం లేదని,

కొరవ 8వ పేజీలో

ఉత్తరక్రియలు

మా ఇంటి ఇలవేల్పు



శ్రీమతి కట్టంరెడ్డి లక్ష్మీ కాంతమ్మ గారు

12.6.2001 తేది మంగళవారం స్వర్గస్తురాలైనది.
ఆమె పవిత్రాత్మకు భగవంతుడు చిరశాంతిని కలుగజేయాలని
ప్రార్థిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కర్మక్రతువులు

27.6.2001 తేది	బుధవారం రాత్రి	నిలుపు (శిలాప్రతిష్ట)
28.6.2001 తేది	గురువారం	ఎత్తురేవు

నిడిగుంటపాళెంలోని మా స్వగృహమునందు జరుగును.
కావున తెలియజేయడమైనది.

భర్త : కట్టంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

కుమార్తెలు	అల్లుళ్ళు	మనుమళ్లు, మనవరాళ్ళు	కుమారులు	కోడళ్లు	మనుమడు, మనవరాలు
తిరుమూరు గిరిజమ్మ	శ్రీనివాసులురెడ్డి	విద్యులత, సుధా	కట్టంరెడ్డి విజయమోహన్‌రెడ్డి	రాజ్యలక్ష్మి	రోహిత్‌రెడ్డి
పాపిరెడ్డి జలజ	వివేకానందరెడ్డి	రాధిక, చైతన్య	కట్టంరెడ్డి శ్రీధర్ రెడ్డి	విజిత	జస్విత
పాలూరు తనూజ	మహేందర్ రెడ్డి	అన్వేష్			

మరుదులు ... తోడికోడళ్ళు :
కట్టంరెడ్డి పద్మరాఘవరెడ్డి...సుజాతమ్మ; కట్టంరెడ్డి రామలింగారెడ్డి...వసంతమ్మ; కట్టంరెడ్డి రాజగోపాల్‌రెడ్డి...మంజులమ్మ
మనుమలు, మనుమరాళ్ళు : కోదండరామిరెడ్డి, అనిత, పవన్‌కుమార్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, మహదేవరెడ్డి, శార్వాణి, శరణ్య

SHANTI ADS, Ph: 330873

దేశంలో జన సమ్మర్ధం - కాంగ్రెస్‌లో ధన క్షామం!

జిప ఎన్నికల సంరంభం ముమ్మరంగా ప్రారంభమైంది. ఇటు తెలుగు దేశం, అటు కాంగ్రెస్ పార్టీలు రెండూ సమర సన్నద్ధమౌతున్నాయి. పరామూలుగా తెలుగుదేశం ముందు మిగిలింది. నియోజక వర్గాల వారీగా కార్యకర్తల సమావేశాలు జరిపి, డ్వాక్రా మహిళలతో ముచ్చట్లాడి తమ ఎన్నికల యంత్రాంగాన్ని హైస్పీడ్ గేర్‌లో కదిలించారు వారు. అధికార పార్టీగా వారికి అదనపు అవకాశాలున్నాయి. ఏదైనా ఏలిస్తే పలకింత అందుబాటులో వుంటాయి. నిధులు పుష్కలం; అభ్యర్థులది పెద్ద రద్దీ. ఒక్కొక్క స్థానానికి డజను మంది పోటీలు పడుతున్నారు. వారిలో నుంచి ఒక పేరు లాటరీ తీసే సరికి తలప్రాణం తోకకు జారడం ఖాయం. వారికున్న ఏకైక సమస్య ఇదొక్కటే. తెలుగుదేశం గాలి తగ్గలేదని, ఈ ఎన్నికలలోనూ గెలుపు సునాయాసమని ప్రచారం వుండడంతో టిక్కెట్ అడిగేవారు ఎక్కువైపోయారు. అది బిసి అయినా, బసి అయినా ఒకటే పోటీ. అయితే ఏ ఎమ్మెల్యే కూడా ఇంత దాకా తమ పరిధిలోని జిప స్థానాలకు అభ్యర్థుల ఎంపిక చేయలేదు. వీరు సూచించే పేర్లు హైదరాబాదుకు పంపితే; అక్కడ చంద్రబాబు రాజముద్రిక వేస్తారట. ఎమ్మెల్యేల మీద అలుకలు, తిరుగుబాట్లు నివారించడానికి ఈ ఎత్తుగడ ఎత్తారు. ఎంపిటిసిల నిర్ణయం మాత్రం స్థానిక నేతలదే. అది కూడా చిన్న తలనొప్పి కాదు. మండలాధ్యక్షుడెవరో ముందు చెప్పకుండా ఎన్నికలు జరపాలన్నది చంద్రబాబు

నెల్లూరు జి.ప. ఎన్నికల ముచ్చట్లు

ఆదేశం. వట్టి ఎమ్మోటిసి అయితే శుద్ధ దండగ. చీపుర పుల్ల విలువ వుండదు. మండలాధ్యక్షుడి పేరు ముందుగా చెప్తే ఎమ్మోటిసిలకు సరైన అభ్యర్థులు ముందుకు రారని చంద్రబాబు భావం.

జుట్టున్న అమ్మ ఏ కొప్పు పెట్టినా చెల్లుతుందని వూరకే అనలేదు కదా? అధికార పార్టీ కాబట్టి వారా ఆటలు ఆడగల్గుతున్నారు. ఇటు జిప ఛేర్మన్ అభ్యర్థిని, అటు మండలాధ్యక్షులను చెప్పకుండా పోటీకి సై అంటున్నారు. జిల్లామంత్రి బంగారు మీనిక కావడం; దాదాపు అందరు ఎమ్మెల్యేలూ జన్మభూమి కాంట్రాక్టుల పుణ్యమా అని స్థితిమంతులు కావడం, అభ్యర్థిత్వం ఆశించేవారు లక్షలు వెదజల్లడానికి సిద్ధపడడం వారి అదృష్టం.

అయితే కాంగ్రెస్ పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధం. వారిని నిధుల కొరత బాగా వేధిస్తున్నది. మొదట మొదట అభ్యర్థిత్వాలు, అడిగే వారు దొరకని పరిస్థితి వుండేది కాని, ఇప్పుడు రిజర్వుడు స్థానాలకు సైతం ముమ్మరంగా తరలి వస్తున్నారు. కానీ ఎవరి చేతిలోనూ రూకలు లేవు. రెండు మూడు స్థానాలు మినహా తతిమా జిల్లా అంతా ధనక్షామం వెంటాడుతున్నది. చందా లిచ్చే వారూ లేరు. మాజీ ఎమ్మెల్యేలెవరిలోనూ జేబు నుంచి తీసిపెట్టుకోగల్గిన సామర్థ్యం లేదు. జిప ఛేర్మన్ అభ్యర్థిని, ప్రతి మండలంలో మండలాధ్యక్షుడిని ముందుగా ప్రకటించి కొంతకు కొంత వారి చేత వెచ్చాలు కొనిపించడం తప్ప వేరే గత్యంతరం కన్పించడం లేదు.

***

అభ్యర్థిత్వాల విషయానికి వస్తే

కొరవ 7వ పేజీలో

నెల్లూరు

* కామసీశాచికి జిల్లా విద్యాశాఖాధికారి

కుట్టీయా ! సిగ్గు ? సిగ్గు ?

నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారిగా నియమితులైన ఎం.రామలింగం చరిత్ర వింటుంటే, ప్రవర్తన చూస్తుంటే జిల్లాలోని బడులకు ఏ దుర్గతి పట్టనున్నదా అనే భయం కల్గుతున్నది. ఈయన్ను ఈ మధ్యే ఇన్‌ఛార్జిగా ఆ కుర్చీలో కూర్చోబెట్టారు. అప్పటి నుంచి జిల్లా మొత్తం మీద స్కూళ్లలో పనిచేసే లేడీ టీచర్లలో వణకు మొదలైంది. ఎప్పుడే స్కూలుకు ఇన్‌స్పెక్షన్ పేరిట వస్తాడో, ఎవరి మీద కన్నేస్తాడోనని హడలి చస్తున్నారట. డిఇఓ రాక ముందుగా తెలిస్తే, అయ్యవారమ్మల చేత సెలవు పెట్టించి, ముఖం తప్పించేస్తున్నారట హెడ్మాస్టర్లు.

అతిశయోక్తి గానే, అభాండంగానే ఈ మాటలనడం లేదు. ఆ దొరవారు సాక్షాత్తు కీచకుడికి డూప్లికేట్ అని జిల్లా యావత్తు కోడైకూస్తున్నది. ఆయన గత చరిత్ర మహాత్మ్యం ఇది! నెల్లూరు నుంచి హైదరాబాదు వరకు ఆయన ఘనత తెలియని వారు విద్యాశాఖలోనే లేరని వర్తమానం. శ్రీమతి ఛాయారతన్ విద్యాశాఖ కార్యదర్శిగా వున్నప్పుడు ఇతడిపై వచ్చిన ఫిర్యాదులు విచారించి, కీచక వృత్తాంతాలు తెలుసుకొని, ఏ బాలికల పాఠశాలకూ ఇతడ్ని ఇన్స్పెక్షన్‌కు పంపరాదని ఉత్తర్వు చేశారట. దాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు శ్రీవారి కామలీలలు.

గతంలో తప్పు చేస్తే చేశాడు - ఇంత పెద్ద పోస్టు దక్కిన తర్వాతైనా తనను తాను సంస్కరించుకొనివుంటే బాగుండేది. అయితే కనకపు సింహాసనంపై కూర్చోబెట్టినా కుక్క కుక్కే కదా? దాని బుద్ధి ఎట్లా మారుతుంది?

సెయింట్ పీటర్స్ హైస్కూలులో 7తరగతి పరీక్ష పేపర్లు దిద్దే సమయంలో - అక్కడి వాచ్‌మెన్ క్వార్టరునే తన కామక్రీడా మందిరంగా మార్చుకొని, లేడీ

డోలేంద్ర

టీచర్లను వేధించడం ప్రారంభించాడట. అది ఓర్చుకోలేక తతిమా అయ్యవార్లు తిరగబడేసరికి గోడ దూకి పారిపోయాడట. కావలి జిప బాలికల పాఠశాలలో పసి పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో చుట్టు ప్రక్కల వారు దేహశుద్ధి చేసి పంపారట.

ఇటువంటి దగుల్బాజీ వ్యక్తిత్వం కల్గిన వాడిని డిఇఓగా నియమించిన ఉన్నతాధికారులను ఏ చెప్పుతో కొట్టాలో చెప్పడం కష్టం. విద్యాసంస్థల పవిత్రత,

కొరవ 7వ పేజీలో

హోటల్ శివప్రియ

ఏ.సి.

పాగతోట సెంటర్, ట్రంకురోడ్డు, నెల్లూరు, ఫోన్లు : 327111, 327112, 327113, 327114

25.6.2001 తేది

13

వార్షికోత్సవ శుభసందర్భంలో





24 గంటలూ వేడినీటి సదుపాయం,

ప్రతిరూముకు స్టార్ టి.వి. కనెక్షన్, లిఫ్ట్ సౌకర్యం

రండి, ఆతిథ్యం స్వీకరించండి!



చెరుకుపల్లి బిచ్చిరెడ్డి
వ్యవస్థాపకులు



చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి
మేనేజింగ్ పార్టనర్

ఆహ్లాదకరమైన వాతావరణం, అన్నింటికీ అందుబాటులో, టౌన్‌కు సెంటర్లో, అన్ని వసతులు కలిగిన మా శివప్రియ మీ సేవకై పునరంకితమయ్యింది.

- నెల్లూరులో మరే హోటల్‌లోను లేని
- ఇండోర్ పార్కింగ్ సౌకర్యం అదనపు ఆకర్షణ.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య హత్య

పాకిస్తాన్‌లో మరొకసారి ప్రజాస్వామ్య వ్యవస్థ వెన్ను పోటుకు గురైంది. నడివీధిలో నిల : నా నరికివేతకు బలైపో యింది. రెండేళ్ల క్రితం ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికైన అధ్య క్షుడు రఫిక్ తరార్‌ని హఠాత్తుగా తొలగించి, సైనిక నియంత జన రల్ ముషారఫ్ సింహాసనా ధిష్టుడై నాడు. ఒక్కరోజు వ్యవధి కూడా లేకుండా, అప్పటికప్పుడు మెడ మీద కత్తి పెట్టి, అధ్యక్ష భవనం దురాక్రమించాడు ముషారఫ్.

నిజానికి ఇప్పటి పాకి స్తాన్‌లో అధ్యక్షుడు పేరుకే; సర్వా ధికారాలు ముషారఫ్ చేతిలోనే వున్నాయి. నవాజ్ షరీఫ్‌ను పదవీ చ్యుతిడిని చేసి, సైనిక తిరుగు బాటు జరిపినప్పటి నుంచి పాకి స్తాన్‌లో ప్రభుత్వమంటూ లేదు. ముషారప్ చెప్పిందే వేదం, చేసిందే శాసనం. రాజ్యాంగాన్ని సైతం నిద్ర బుచ్చారాయన. అధ్య క్షుడు నామమాత్రమే! ఆ లాంఛ నాన్ని సైతం లేకుండా చేశారి ప్పుడు. మరొక రెండు మూడు వారాలలో భారతదేశ పర్యటనకు రాబోతున్న తరుణంలో ఈ ఆకస్మిక పరిణామం తటస్థించడం గమనార్హం.

దేశాధినేతలు విదేశీ పర్యటన లకు వెళ్లినప్పుడు - వారి పదవు లను బట్టి స్వాగత సత్కారాలు జరుగుతాయి. దేశాధ్యక్షుడైతే, అతిధిదేశం అధ్యక్షుడు స్వాగతం పల్కుతాడు; ప్రధాని అయితే ప్రధానమంత్రి విమానాశ్రయానికి వస్తాడు. ముషారఫ్ ఇప్పటి వరకు కేవలం సైనికాధిపతి మాత్రమే. ఆ హోదాలో భారత పర్యటనకు వస్తే కేవలం సైనికాధికారులు మాత్రమే స్వాగతించడం ప్రొటోకాల్ పద్ధతి. అది తనకు అవమానమని భావించి, దేశాధ్యక్షుడి హోదాలో ఢిల్లీకి రావడం కోసం ఈ ప్రజాస్వామ్య ఘాతుకానికి పాల్పడినట్లున్నా రాయన.

పాకిస్తాన్ గత చరిత్ర సమ స్తం ప్రజాస్వామ్య హత్యాపాతక మయమే! గత యాభై ఏళ్ల కాలంలో ఇప్పటికెన్ని సార్లు జరిగిందో ఇట్లా! స్వతంత్ర పాకిస్తాన్ చరిత్రలో ముప్పాతిక భాగం సైనిక నియంతల పాలన క్రిందే గడిచి పోయింది. భారతదేశంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనప్పటికీ ప్రజాస్వామ్య వ్యవస్థను సజీవంగా, సలక్షణంగా కాపాడుకొంటూ రాగల్గుతున్నాం. పొరుగునే వున్న దేశం ఇట్లా అరాచ కమయం కావడం దురదృష్టకరం. ఆసియా ఖండం రాజకీయ సుస్థి రతకు, ప్రశాంతతకు చాలా కీలక మైన భౌగోళిక ప్రదేశం పాకిస్తాన్. ఇరాన్, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, చైనా, భారత్ వంటి దేశాలన్నిటిపైనా పాకిస్తాన్ ప్రభావం వుంటుంది. అటువంటి - కీలక దేశం ఇట్లా అరాచక మయం కావడం ఒక్క భారతదేశానికే కాక - మొత్తం ఆసియాకంతటికీ ప్రమాదకరం. ఈ పరిణామాన్ని యావత్ ప్రపంచం మౌనంగా తిలకించవలసిరావడం మరింత దురదృష్టకరం.

ఇప్పటికే పాకిస్తాన్ భారత వ్యతిరేక కాశ్మీరీ తీవ్రవాదులకు; అమెరికా వ్యతిరేక ఆఫ్ఘన్ కిరాయి సేనలకు స్థావరంగా మారింది. మరొక ప్రక్క మాదక ద్రవ్యాల స్మగ్లర్లు, అక్రమ ఆయుధాల వ్యాపా రులు కరాచీని తమ కేంద్రంగా మార్చుకున్నారు. వీరి విషయంలో ప్రభుత్వం ఏ జోక్యమూ చేసుకోలేని బలహీన స్థితిలో పడిపోయింది. ఇప్పుడిక వారి ఆగడాలకు అడ్డు, అదుపు వుండదు. ప్రజాస్వామిక ప్రభుత్వం వుంటే ప్రపంచ దేశాలు వారిపై వత్తిడి చేసి, అరాచక శక్తుల అదుపుకోరే అవకాశం వుంటుంది. సైనిక నియంతలను ఎవరేమి చేయగలరు?

ఈ నేపథ్యంలో ఇండియా పర్యటనకు వస్తున్న ముషారఫ్‌కు వాజ్‌పాయి ప్రభుత్వం అట్టహాసంగా స్వాగతం పల్కడం; ఎక్కడలేని ప్రాధాన్యత కల్పించడం విచిత్రంగా వుంది. ఏ ఉద్దేశంతో మన ప్రధాని ఇంత ఆత్రుత కన్పరుస్తున్నారో

జమీన్‌రైతు

అర్థం కాని విషయం. నిజానికి ఈ పర్యటనతో ఉభయ దేశాల మధ్య సత్సంబంధాలు మెరుగుపడ తాయన్న విశ్వాసం ఎవరిలోనూ లేదు. కాశ్మీర్ విషయంలో కాని, ఐఎస్ఐ సృష్టిస్తున్న విధ్వంసక చర్యల పట్ల కాని పాక్ పాలకుడు ఎటువంటి హామీ ఇవ్వబోవడం లేదని తేలిపోయింది. గతవారం రోజులుగా ఆయన చేస్తున్న ప్రకట నలు ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

అయినప్పటికీ దీనికింతటి ప్రాధాన్యత కల్పించడం కేవలం దేశ హితం కోరి అన్న వాదన సమ్మబుద్ధి కాపడం లేదు. రిలయన్స్ కంపెనీ అధినేత ధీరూభాయి అంబానీ గుజరాత్‌లో నిర్మించిన పెట్రోలియం కాంప్లెక్స్‌కు ఇరాక్ నుంచి గ్యాస్ పైప్‌లైన్ నిర్మించ డానికి ప్రయత్నిస్తున్నాడు. అది పాకిస్తాన్ భూభాగం మీదుగా రావాలి. ఆ వ్యాపార అవసరం కోసం వాజ్‌పాయిని పిల్చించి, పాక్ పాలకుడికి ఆహ్వానం పంపారని ఒక అభిప్రాయం. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అది నిజమన్పిస్తున్నది.

స్వదేశీ వ్యాపార సంస్థలకు లాభం చేకూర్చే నిర్ణయాలు చేయడం తప్పుకాదు; కాని వాటి కోసం అంతర్జాతీయ దౌత్య సంబం ధాల విషయంలో రాజీ పడడం ప్రమాదకరం. ముషారఫ్ దేశాధ్యక్షత స్వీకరించగానే, తతిమా దేశాలకు ఆ సమాచారం చేరేలోగానే వాజ్ పాయి ముషారఫ్‌కు అభినందన సందేశం పంపి, అధికారికంగా గుర్తించడం ఈ ప్రచారానికి ఒక సంకేతం. బిజెపి నేతలు మన దేశాన్ని ఏమి చేయబోతున్నారో అర్థమే కావడం లేదు.

జనవాణి

'సర్పంచ్'ల రీకాల్ మంచిదే

ప్రజలకు ఉపయోగపడని సర్పం చులను తమ పదవీ కాలం మధ్యలో వెనక్కు పిలిచే పద్ధతి (రీకాల్)ను ప్రవేశపెట్టే విషయమై పంచాయతీ చట్టాలను మారుస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు. అటువంటి గ్రామాల్లో సర్పంచులుగా ఎన్నికైన వారు ఒకటికి, రెండు సంవత్సరాలు బాగానే పనిచేస్తున్నారు. ఆ తర్వాత దారి తప్పుతున్నారు. ఇటు వంటి పరిస్థితుల్లో రీకాల్‌పద్ధతి గ్రామా భ్యుదయానికి ఎంతగానో దోహద పడుతుందనాలి.

కుల్లూరు సాధుకృష్ణప్రసాద్

ముస్లింలకు అవకాశమివ్వండి!

జిల్లా జనాభాలో 1/3 వంతు సంఖ్యలో ముస్లింలున్నారు. కాని రాజకీయ ప్రాతినిధ్యమే లేదు. గతంలో సాదాగర్ మహబూబ్‌ఖాన్, హైదర్ సాహెబ్‌లు మాత్రం నెల్లూరు మునిసిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు కాగలిగారు. ఇప్పటి మునిసిపల్ వైస్‌ఛైర్మన్ సందానిబాషా కూడా అతికష్టం మీద ఈ పదవిని పొందారు. కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులు ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి ముస్లింల ఓటు వేయించుకొని లబ్ధి పొందుతున్నారు. ముస్లింలలో సంఘటిత శక్తి లేకపోవడమే దీనికి కారణమనవచ్చు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోఎమ్మార్టిసి, జడ్పీటిసి స్థానాల్లో ముస్లింలు ఎక్కువగా వుండే ప్రాంతాల్లో వారికే టిక్కెట్లు ఇచ్చేపనికి రాజకీయ పార్టీలు శ్రీకారం చుట్టాలి. ముస్లింలను కలకాలం ఓటు బ్యాంకులు గానే రాజకీయ పార్టీలు చూడకూడదు.

నెల్లూరు షేక్ అజ్మతుల్లా

ఆ నీచుని పేరు బయట పెట్టాల్సింది

జూన్ 8తేది జమీన్‌రైతు సంచిక సణుగుడు శీర్షికలో ప్రచురిత `పసిపిల్లతో ప్రిన్సిపాల్ కామక్రీడ - శీలానికి వెలకట్టిన పోలీసు దొర' వార్త చదివాక రక్తం మరిగిపోయింది. ఈ నీచకార్యానికి పాల్పడ్డ ప్రిన్సిపాల్ పేరు, సహకరించిన పోలీసు దొరపేరు వ్రాస్తే సమాజానికి ఎంతో మేలు జరిగేది. ధనారనే

కొరవ 12వ పేజీలో

50 ఏళ్ల క్రితం

జమీన్‌రైతు

22.6.1951

పేజీలు:12 వెల: 0-3-0

నిజమా?.... నీలివార్తా??

ఇటీవల మద్రాసు మంత్రి వర్గం లో ఒక ముఖ్య సంఘటన జరిగినట్టు ఇటీవలే అనుకొంటున్నారు. మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి కల్లూరు చంద్రమౌళి గారు వుద్రేక పూరితమైన ఒక సమయంలో తొందరపాటుతో తన పదవికి రాజీనామా ఇచ్చారని, మరుక్షణంలో, తాను రాజీనామా యిస్తున్నది మంత్రి పదవికని తెలుసుకొని వుపసంహరించు కొన్నారని యిచ్చట పుకారుగా వుంది. ఇది నిజమైనదో, లేక నీలివార్తో తెలియదు. కాని మంగళగిరి బస్సు రూట్ (స్కాండల్) విషయం మంత్రి వర్గ చర్చలలో ప్రసక్తి వచ్చినప్పుడు, ఈ సంఘటన జరిగిందని, ముఖ్య మంత్రి కుమారస్వామి రాజాగారినే ఇది కలవరపరచిందని అంటారు. ఎంత వరకు నిజమో?

ఎలక్షన్ సన్నాహాలు

నెల్లూరు జిల్లాలో వున్నంత ఎలక్షన్ హడావుడి మరే జిల్లాలోను వున్నట్టు లేదు. అందులో ముప్పేట ముఠా రాజకీయాలకు ప్రఖ్యాతి వహించిన కృష్ణ జిల్లాలోని ఎలక్షన్ కదలిక ఏ మాత్రం లేదంటే, ఇతర జిల్లాల సంగతేమిటి? అన్నివిషయాల్లో స్తబ్ధతను ప్రదర్శించే నెల్లూరు జిల్లా ఈ విషయంలో మాత్రం చురుకుదనం వున్నందంటే అది మంచికి దోహదమి స్తుందో లేక విపరీత పరిణామాలకే దారితీస్తుందో చూడవలసి వుంది.

***

మేము గతవారంలోనే సూచించి నట్టు బత్తెననాయుడు, నలమోతు నాయుళ్ల మధ్యనే కాంగ్రెస్ టిక్కెట్ పోటి పడుతుందేమో? గుర్రం వెంచ య్య తాను స్వయంగానే తలపడ ప్రయత్నిస్తున్నట్టు వార్త. కాంగ్రెస్ టిక్కెట్టుకు తను జేసే ప్రయత్నాలు విఫలమైతే, కొండయ్య జిల్లా బోర్డు ధోరణి అనుసరిస్తారో, లేక ప్రజాపార్టీ అభ్యర్థిగా ముస్తాబౌతాడో చూడవలసి వుంది.

నెల్లూరు ముచ్చట్లు

స్థానిక పత్రికలు

మాసపత్రికగా వుండి ఈ మధ్య రెస్టు తీసుకొంటుండిన `అరుణరేఖ' గారు జూలై 7 నుండి పక్షపత్రికగా ప్రయాణిస్తుందట.

***

నెల్లూరు న్యూస్ తిరుగా ఈ

కొరవ 12వ పేజీలో


అన్ని స్కూల్సు యూనిఫారంలు
మిల్లు ధరలకే లభించును
విమల్ జంక్షన్
కాపువీధి, నెల్లూరు. ఆ 325420
25% పంజాబి డ్రస్సెస్ & నైటీస్‌పై
బంపర్ డిస్కౌంట్

కాగుతున్న 'నూనెల' ధరలు

ఒక్కసారిగా వంట నూనెల ధరలు పెరిగి పోవడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు విలవిల లాడిపోతున్నారు. రెండువారాల క్రితం వరకు కిలో 22 రూపాయలు అమ్ముతుండిన పామోలిన్ పాకెట్ 28 రూపాయలయ్యింది. సన్‌ఫ్లవర్ ఆయిల్ వివిధ బ్రాండ్లను బట్టి కిలో 52 రూపాయల వరకు ప్రస్తుతం పలుకుతుంది. మలేషియా నుంచి దిగుమతి అయ్యే పామోలిన్‌పై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పన్ను వేయడం వల్ల వంట నూనెల ధరలకు రెక్కలొచ్చాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. దీన్ని సాకుగా చూపి రిటైల్, హోల్ సేల్ వ్యాపారస్తులు పామోలిన్, సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్లను బ్లాక్ చేసి లాభపడుతున్నారు. జిల్లా వేరుశనగ పంట వేయడం బాగా తగ్గిపోయింది. గతంలో జిల్లాలో 54 ఆయిల్ మిల్లులుండేవి. ఒక్కొక్క మిల్లు ద్వారా 7,200 కేజీల నూనె ప్రతిదినం తయారయ్యేది. ఇటీవల సప్తాలను గురై 49 మిల్లులు మూసివేయడం వల్ల వేరుశనగ నూనె ధర కూడా కిలో 42 రూపాయలు పలుకుతుంది. మార్కెట్‌లో వంట నూనెల రేట్లు పెరగడంతో కల్తీ నూనెలు విజృంభించాయి. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖను ప్రభుత్వం రద్దు చేయడంతో బ్లాక్ మార్కెటీర్లను అడుపుచేసే వారు లేరు.

సామాన్యుడు బ్రతికేదెట్లా?

వంట నూనెల తోపాటు నిత్యావసర వస్తువులైన కందిపప్పు, మినపప్పు, పచ్చిశనగపప్పు, పెసలపప్పు, చింతపండు, ఉల్లిపాయల రేట్లు కూడా పెరిగిపోయాయి. దీనికి తోడు గతంలో ఎన్నడూలేనంతగా కూరగాయల ధరలు కూడా కొండెక్కి కూర్చొన్నాయి. టమోటాలు, వంకాయలు, చేమగడ్డలు, ఉర్లగడ్డలు, చివరకి బీరకాయలు, దొండకాయలు సైతం కిలో పది రూపాయలకు తక్కువ పలకడం లేదు. పచ్చిమిరపకాయలు, బీన్స్ అయితే ఏకంగా కిలో 20 రూపాయలు పలుకుతున్నాయి. బొటాబొటి జీతాలతో బతికేవారు పెరిగిన రేట్లతో చచ్చి బతుకుతున్నారు.



నెల్లూరు టౌన్‌లో వాణిజ్య పరిస్థితిని మెరుగుపర్చేందుకు పూండ్ల వెంకురెడ్డి ట్రస్ట్ ఇచ్చిన బండ్లను ప్రారంభిస్తున్న చేరసీ అనూరాధ, ప్రక్కన కొన్దిలర్లు శమంతకమణి, దిన్నెర కృష్ణమూర్తి, వెంకటస్వామినాయుడు, విజయలక్ష్మి, శ్రీనివాసులురెడ్డి

లంచాలపునాదిపై అక్రమభవంతులు

నెల్లూరులో మునిసిపల్ స్థలాలను ఆక్రమించి పలువురు పెద్ద పెద్ద భవనాలు కట్టుకొంటున్నారు. మరికొందరు మునిసిపాలిటీకి ప్లాన్లు సమర్పించక, పర్మిషన్లు తీసుకోక ఇష్టమొచ్చినట్లు అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారు. దీని వల్ల మున్సిపాలిటీకి లక్షలాది రూపాయల రాబడికి గండి పడింది. నేతలు మాత్రం పరస్పరం జుట్లు ముడేసుకొని కొట్టుకుంటూ వుంటే, అధికారులు, సిబ్బంది అక్రమ నిర్మాణాలను అనుమతించి డబ్బులు దోచుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టే వారి వద్ద మునిసిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు లక్షలాది రూపాయలు లంచాలుగా మెక్కి ఈ వ్యవహారాలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ఈ యేడాది జనవరి నుంచి జూన్ వరకు టౌన్‌లో 55 మంది అక్రమ నిర్మాణాలు చేపట్టారు. వీరిలో అచారివీధిలోని త్రిలోక్‌నాథ్ పర్మిషన్ లేకుండానే రెండవ అంతస్తు, సంతపేటలోని నాళం రమణయ్య అనుమతి లేకుండా భవన నిర్మాణం, ఆచారివీధిలో ఎ.మురుగన్ మూడవ అంతస్తు, ట్రంకు రోడ్డులో రాధాకృష్ణమూర్తి రెండవ అంతస్తు, కాకర్లవారివీధిలో ఎం.రాజ్యలక్ష్మి ప్లాన్ లేకుండానే భవనం, బృందావనంలో డాక్టర్లు లలిత హెబ్బార్, లోకనాథం అదనపు కట్టడాలు కట్టుకొంటున్నారు. పొదలకూరు రోడ్డులో ఎన్.హనుమంతరావు, రెవిన్యూ కాలనీలో పి.కృష్ణయ్య మొదటి అంతస్తు, సావిత్రినగర్‌లో సి.హెచ్.విజయకుమారి, హరిపేక్ ముతహర్ ప్లాన్లు సమర్పించక కొత్త ఇళ్లు, వేదాయపాళెంలో సోమయ్యనాయుడు నాల్గవ అంతస్తు నిర్మాణానికి ఉపక్రమించారు. ఎకెనగర్ ప్రాంతంలో పి.లక్ష్మమ్మ, కె.పరంధామయ్య, రఘురామిరెడ్డి, శంకరన్ కాలనీలో బి.సుబ్రహ్మణ్యం, అయ్యప్పదేవాలయం వద్ద సి.హెచ్.నాగరాజు, హౌసింగ్ బోర్డు కాలనీలో పి.పెంచలమ్మ, పొదలకూరు రోడ్డులో టి.వెంకయ్య, వెంకటరెడ్డినగర్‌లో టి.శ్రీహరిరెడ్డి, చంద్రమౌళినగర్‌లో సి.హెచ్.దాక్షాయణి, ఎ.కె.నగర్‌లో వి.శేఖర్‌రెడ్డి, కొండాయపాళెం గేటు ప్రాంతంలో ఎం.మురళీ కృష్ణంరాజు, ఆర్.రామకృష్ణంరాజు, రాంనగర్‌లో ఎం.సుచరిత, పేక్ మస్తాన్ అక్రమ నిర్మాణ కార్యక్రమాల్లో నిమగ్నమై వున్నారు. మాగుంట లేఅవుట్ సి.హెచ్.రాధిక, కృష్ణపట్నం రోడ్డులో వి.బి.రెడ్డి, రవీంద్రనగర్‌లో చాన్‌బాషా, సరస్వతినగర్‌లో శివకుమార్‌రెడ్డి, ఉమ్మారెడ్డిగుంటలో సుధాకర్, ట్రంకురోడ్డులో ఆర్.నారాయణరెడ్డి, ద్వారక్‌నాథ్‌రెడ్డి ప్లాన్లు లేకుండానే కట్టడాలు కడుతున్నారు. రామలింగాపురంలో ఎం.రమణయ్య, సోమవరపు రవీంద్ర, మూలపేటలో అబ్దుల్ రహీం, బొడ్డు కృష్ణారెడ్డి, జి.ఎన్.టి రోడ్డులో సురేంద్రరెడ్డి తమ ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు చేస్తున్నారు. పప్పులవీధిలో బోడే విజయలక్ష్మి, కంసాలివీధిలో ఎర్రగుంట్ల రమణారెడ్డి, దోనిపర్తి సాయిగిరిధరరావు, ఉస్మాన్ సాహెబ్‌పేటలో సి.హెచ్. వెంకటరమణి

తొరవ 13వ పేజీలో

అడ్డుకొనేవారేరీ!

టౌన్‌ట్రాఫిక్‌కు మరిన్ని చిక్కుముళ్లు

నెల్లూరు టౌన్‌లోని ట్రాఫిక్‌లో పోలీసులు చేసిన స్వల్ప మార్పు, చేర్పుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు మార్పు - చేర్పులు చేశామని పోలీసులు చెబుతుండగా, కాసింత కూడా ఆలోచించని పోలీసుల వైఖరికి ప్రజలు తూర్పారపడుతున్నారు. కావలి వైపు నుంచి వచ్చి ఆత్మకూరు బస్టాండ్ వద్ద చేరే ట్రాఫిక్‌తోపాటు, స్టోన్‌హౌస్‌పేట నుంచి వచ్చే ట్రాఫిక్‌ను ప్రక్కనే వున్న బైపాసు రోడ్డులోకి మళ్లించారు. దీనివల్ల బోసు బొమ్మ, కనకమహల్, గాంధీ బొమ్మ సెంటర్లలో సైతం పనివున్నవాళ్లు విజయమహల్ గేటును దాటి తిరిగి వెనుకకు రావాల్సి వస్తుంది. దీనివల్ల 16తేది నుంచి విజయమహల్ గేటు వద్ద గంటల తరబడి ట్రాఫిక్‌తోపాటు, కొన్ని సందర్భాల్లో రైళ్లు సైతం ఆగిపోయాయి. గంటల తరబడి వేచివుండలేని ప్రజలు నిర్మాణపు పనులు పూర్తిగాని విజయమహల్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలోకి వెళ్లి గాయపడుతున్నారు. గేటు వద్ద వేచివుండలేని వారు బైపాసు రోడ్డు రేబాలవారి వీధి, సిఆర్‌పి డొంక ద్వారా ఎర్రలరేవు జంక్షన్‌కు పోలీసులు మళ్లిస్తున్నారు. ఈ మార్పులు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. వీటిని ఎస్పీ ఒకసారి స్వయంగా పరిశీలించి పాత పరిస్థితులు పునరావృతం చేస్తేనే మంచిదేమో?

నెల్లూరుసంగతులు

రోడ్డు శంకుస్థాపనపై రచ్చ రాజకీయం!

నెల్లూరు మునిసిపాలిటీలో అభివృద్ధి పనులు, ప్రజాసమస్యల పరిష్కారం కన్నా; వర్గ రాజకీయ పోరాటాలు, వ్యక్తిగత నిందారోపణలకే ప్రాధాన్యం ఇస్తున్నారనడానికి 12తేది సాయంత్రం జరిగిన సంఘటనలు తార్కాణాలుగా మీదుగా రామలింగాపురం సెంటర్‌లోని ఇరిగేషన్ ఆఫీసు వద్దకు వచ్చి అక్కడి నుంచి విఆర్‌సి సెంటర్ మీదుగా తమ గమ్యాలకు చేరాల్సి వస్తోంది. రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవాబుపేట నుంచి టౌన్‌లోకి ప్రవేశించే చిన్న వాహనాలు తడికెలబజారు,

తొరవ 13వ పేజీలో

కంటి శుక్లానికి మత్తుసూది, కట్టు, కుట్లులేని లేజర్ ఆపరేషన్

NO ANASTHESIA, NO PAD, NO STITCH, NO REST SURGERY

సింహపురి పట్టణమున మొట్టమొదటిసారిగా "అరవింద నేత్రాలయ" నందు

- డబుల్ ఎఫ్.ఆర్.సి.యస్ (FRCS) (లండన్) డా. అమర్ అగర్వాల్ గారి అధ్వర్యములో
- మత్తుసూది కాని, మత్తు డ్రాప్స్ కాని లేకుండానే ఆపరేషన్.
- అతి చిన్న కోత 3 మి.మీ. పరిమాణంలోనే సాధ్యం.
- మెత్తని మడతపెట్టగల కటకాన్ని (Foldable IOL) అమర్చటం.
- కుట్టు వేసే పనే లేదు.
- ఆపరేషన్ తరువాత కట్టుకాని, బ్యాండేజికాని అవసరము లేదు.
- ఆపరేషన్‌కు పట్టే సమయం కేవలం 15 ని.లు మాత్రమే.
- ఆపరేషన్ సమయంలోగాని, ఆపరేషన్ తరువాతగాని అసౌకర్యం నామమాత్రం.
- అతిస్వల్పకాలంలో కోలుకోవడం.
- ఆపరేషన్ తరువాత "అస్టిగ్మేటిజమ్" (దృష్టి మాంద్యం) వచ్చే అవకాశాలు చాలా తగ్గిపోవడం.

సంప్రదించండి


అరవింద్ నేత్రాలయ
aravind nethralaya

కస్తూరిదేవినగర్, పాగతోట, నెల్లూరు. ఫోన్: 329639



డా. శాంతికుమార్ రెడ్డి,
MS., FGO, FPSM ముంబై

అభినందనలు



ఎంసెట్ 2001లో రాష్ట్రస్థాయిలో మెడికల్, ఇంజనీరింగ్‌లలో ఎన్నో ర్యాంకులు సాధించి అనితర సాధ్యుడు అనిపించుకున్న

శ్రీ పి. నారాయణ గారికి

(ఛైర్మన్, నారాయణ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్)

మా హృదయపూర్వక అభినందనలు

మోడెం కోటారెడ్డి
S.V. FILLING STATION :: PADUGUPADU

నెల్లూరు వుబ్బళ్లు

జనార్దనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, నరసారావు పేట ఎమ్పీ నేదురుమల్లి జనార్దనరెడ్డి 20తేది నెల్లూరు వచ్చారు. ఇందిరా భవన్‌లో పార్టి నాయకులు, కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై చర్చలు జరిపారు. 21తేది వెంకటగిరిలో22తేది గూడూరులో పార్టి కార్యకర్తలతో సమావేశమయ్యి, రాత్రికి ఛార్మినార్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి హైదరాబాద్ వెళ్లారు.

ఎస్‌ఐ ఓవర్ యాక్షన్ - విఆర్‌కు పిలిచిన ఎస్పీ!

నెల్లూరు ఫోర్త్ టౌన్ సబ్ ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్‌ను ఎస్పీ శ్రీనివాసరెడ్డి విఆర్‌కు పిలవడం చర్చనీయాంశమయ్యింది. శివప్రసాద్ డి.ఆర్.ఉత్తమ డేన్ ఇన్ హోటల్‌పై దాడి జరిపి ఎస్పీ పేరు దుర్వినియోగం చేయడంతో ఎస్‌ఐకు బదలీ వేటు పడింది. ఈ ఎస్‌ఐ గతంలో ఈస్టార్ హోటల్‌పై రెండు, మూడుసార్లు ఇదే మాదిరి దాడి చేశాడట. ఎక్కువ మొత్తంలో మామూళ్లు ఇవ్వమని హోటల్ యాజమాన్యంతో తరచూ పేచీపడేవాడట; వారందుకు నిరాకరించడంతో ఎస్పీ పంపగా వచ్చానని హోటల్‌కు వెళ్లి గందరగోళం సృష్టించారట. దీని మీద హోటల్ యాజమాన్యం రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయడంతో ఎస్పీ ఈ చర్య తీసుకొన్నారు.

ఎస్పీ శ్రీనివాసరెడ్డి పేరు ఉపయోగించుకొని ఓవర్ యాక్షన్ చేస్తున్న ఎస్‌ఐలకు శివప్రసాద్ బదలీ ఒక షాక్ ట్రీట్‌మెంట్. ఇకనైనా మిగతా సబ్‌ఇన్స్‌పెక్టర్లు తమ పద్ధతి మార్చుకొంటే బాగుంటుంది.

హోర్డింగ్ పడి గాయపడ్డ మహిళలు

నెల్లూరు టౌన్‌లో వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన హోర్డింగులు ఎంత ప్రాణాంతకమో బుధవారం సాయంత్రం లీలామహల్ సెంటర్‌లో జరిగిన సంఘటన రుజువు చేసింది. విసురుగా గాలి వీచేసరికి లీలామహల్ ఎదురుగా ప్రకాష్ ఆర్ట్స్ ఏర్పాటు చేసిన పబ్లిసిటీ హోర్డింగ్ నేలపైకి వాలిపోయింది. ఆ సమయంలో దారిన పోతున్నకసుమూరు వెంకటశేషమ్మ (50), ఆర్. భువనేశ్వరి (43) అనే మహిళలపై పడడంతో వీరిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. దగ్గరలో వున్న జయభారత్ ఆస్పత్రికి తరలించి వెంటనే చికిత్స చేయడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ హోర్డింగ్‌కు ఆధారంగా వుండే ఐరన్ గడ్డర్స్ తుప్పు పట్టిపోయినా నిర్వాహకులు పట్టించుకోక పోవడం వల్లే ఈ ప్రమాదం జరిగింది. సినిమా వదిలిన సమయంలో ఈ హోర్డింగ్ పడివుంటే ఎందరు గాయపడేవారో.... ఎందరు ప్రాణాలు కోల్పోయేవారో?

మునిసిపల్ ఛేర్మన్‌పై నిప్పులు చెరిగిన వివేకా!

నెల్లూరులో అభివృద్ధి కార్యక్రమాల విషయంలో రాజకీయ రాగద్వేషాలకు తాను అతీతుడనని ఎమ్మెల్యే వివేకానందరెడ్డి చెప్పుకొన్నారు. గురువారం సాయంత్రం ఎసి సెంటర్‌లో విలేఖరులతో మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి తాను అడ్డుగా వున్నానని మునిసిపల్ ఛేర్మన్ అనురాధ చేసిన విమర్శలపై తీవ్రంగా స్పందించారు. అభివృద్ధి పనులు చేయడం చేతకాక ఆమె తగాదాలతో కాలం వెళ్లదీస్తున్నారని; ప్రజల దృష్టిని మళ్లించేందుకు అనవసర విమర్శలు చేస్తున్నారని; మునిసిపాలిటీకి నిధులు తెచ్చింది తానేనని; తాము చేసింది ఏమిటో చెప్పుకోలేని వారు చేసే విమర్శలు పట్టించుకోనని; మునిసిపల్ ఛేర్మన్‌గా ఐదేళ్లు పనిచేసినా నెల్లూరును ఇంత నీచస్థితికి దిగజార్చలేదని, మునిసిపాలిటీ పరువు తగాదాలతో వీధికి ఈడ్చలేదని వివేకానందరెడ్డి తన సహజధోరణిలో చెప్పుక పోయారు.

వేళ్లూనుకొన్న వ్యభిచార గృహంపై దాడి

నెల్లూరు టౌన్ పోస్టల్ కాలనీలో 20ఏళ్లుగా నడుస్తున్న ఒక వ్యభిచార గృహంపై పోలీసులు ఎట్టకేలకు ధైర్యం చేసి 21తేది సాయంత్రం దాడి చేశారు. ఈ వ్యభిచార గృహంలో పలువురు ప్రముఖ రాజకీయనాయకులు; అధికారులు సేద తీరేవారు. సెల్‌ఫోన్‌లలో విటులను రప్పించి, వ్యాపారం చేసే ఈ గృహనిర్వాహకురాలు పద్మ; ఆమెతోపాటు కోదండరామపురానికి చెందిన పద్మ, విజయవాడకు చెందిన జ్యోతి, మండపాలవీధికి చెందిన సతీష్ అనే యువకుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. ఈ వ్యభిచార గృహంలో 300 మంది ప్రముఖుల విజిటింగ్ కార్డులు, పలువురు యువతుల ఫోటోలతో కూడినఆల్బంలు, బ్యాంక్ అకౌంట్ల లావాదేవీలకు సంబంధించిన పాసు పుస్తకాలు, కొంత మేర డబ్బు స్వాధీనం చేసుకొన్నారు. దాడిలో ఎస్పీ ఐడిపార్టి ఇన్‌చార్జ్ ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, ఫిఫ్త్ టౌన్ ఎస్‌ఐ జయరామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఫోటో, వీడియోగ్రాఫర్ల నిరసన

ఫోటో, వీడియో గ్రాఫర్లపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5శాతం సర్వీసు టాక్స్‌ను నిరసిస్తూ నెల్లూరు టౌన్ ఫోటో, వీడియోగ్రాఫర్లు 21తేది నిరసన ప్రదర్శన చేస్తూ కలెక్టరేట్ చేరుకొన్నారు. ఫోటో, వీడియో గ్రాఫర్లు మారిన పరిస్థితులకు అనుగుణంగా వృత్తిని కొనసాగించడమే కనాకష్టంగా మారిన ప్రస్తుత తరుణంలో టాక్స్ విధించడం తగదన్నారు. తాము పడుతున్న బాధలపై ఒక వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు అందజేశారు. ప్రదర్శనకు టౌన్‌ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.కోటేశ్వర రావు నాయకత్వం వహించారు.

అనిల్ ఆస్పత్రిలో వాస్కులర్ డాప్లర్

నెల్లూరు పొగతోటలోని షుగర్ డాక్టర్ అనిల్ కుమార్‌రెడ్డి తన క్లినిక్‌లో వాస్కులర్ డాప్లర్ పరికరాన్ని కొత్తగా పెట్టారు. ఈ పరికరం షుగర్ రోగుల్లో వచ్చే కాళ్లకు సంబంధించిన రక్తప్రసరణ సమస్యలు, నరాలు మూసుకపోవడం, కాళ్లు తిమ్మిర్ల వంటి వాటిని ముందుగానే తెలుసుకోవచ్చు. మద్రాసు, హైదరాబాద్, బెంగుళూరు ఆస్పత్రులలో వుండే ఈ వాస్కులర్ డాప్లర్‌ను నెల్లూరుకు తెచ్చిన డాక్టర్ అనిల్ షుగర్ రోగులపాలిట ఆపద్బాంధవుడే!

ఏనుగు పట్టాభిరామిరెడ్డి జయంతిసభ

ఏనుగు పట్టాభిరామిరెడ్డి 98వ జయంతి సభ 17తేది సుబేదారు పేటలోని ఆయన కాంస్య విగ్రహం వద్ద జరిగింది. దళిత బాలబాలికలకు ఆయన చేసిన సేవలను రిటైర్డ్ ప్రావిడెంటు ఫండ్ కమిషనర్ పి.అరుణాచలం ప్రస్తుతించారు. మాజీ ఎమ్మెల్యే బోగి మస్తానయ్య, జ్యోతి మాలకొండయ్య, ఓబులేశు, నాగిరెడ్డి సునీల్‌కుమార్‌రెడ్డి, నాగిరెడ్డి ప్రవీణ్‌కుమార్, శ్రీమతి శేషమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

మూలపేట ఇఎస్‌ఆర్‌ఎం హైస్కూల్‌లో చదివే పేద విద్యార్థులకు మునిసిపల్ ఛేర్మన్ అనురాధ 21తేది నోటు పుస్తకాలు పంపిణీచేశారు. స్వర్గీయ ఎస్.ఏ. శేషగిరిరావు, ఆనం ప్రభావతమ్మ, కె.వి.రమణయ్య జ్ఞాపకార్థం వారి సంబంధీకులు శ్రీలత, మురళి ఇచ్చిన విరాళాలతో ఈ నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్కూల్ హెడ్మాస్టర్ ఎం.నాగభూషణం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తొరవ 8వ పేజీలో

సణుగుడు

2వ పేజీ కొరవ

ప్రాధాన్యతల పట్ల ఏ కొంచెం మన్నన వున్నా ఇటువంటి వారి పట్ల నిర్లయాలు తీసుకొనేటప్పుడు వెనుక ముందు ఆలోచించి వుండేవారు.

ఇతను ప్రవృత్తి కాదు - వృత్తి రీత్యా కూడా దాల పగ్రత వున్నట్లుంది. ఉద్యోగం కోసం సమర్పించిన అతడి డిగ్రీ సర్టిఫికేట్లు, శిక్షణా సర్టిఫికేట్లు తప్పుడివి అట. దీనిపై విద్యాశాఖ కార్యదర్శి విచారణకు ఆదేశిస్తే - 10నెలలకు పైనుంచి ఎన్ని ఆదేశాలు పంపినా విచారణకు హాజరు కావడం లేదట. విసిగిపోయిన విద్యాశాఖ కార్యదర్శి వి.వి. సుబ్బారావు అతడ్ని నెల్లూరు జిల్లా నుంచి బయటకు పంపించివేయమని ఉత్తర్వు చేశాడు. అయినా దీన్ని తొక్కిపెట్టి ఏకంగా డిఇఓ కుర్చీలో కూర్చోబెట్టారంటే అతడి పలుకుబడి అర్థం చేసుకోవచ్చు. ఇటువంటి కీచకులు ఆ పదవిలో వుండడం జిల్లాకు క్షేమం కాదు. కలెక్టర్ గారు తక్షణం అతడ్ని అక్కడి నుంచి తప్పించే ప్రయత్నం చేయడం మంచిది.

ధన క్షామం

2వ పేజీ కొరవ

తెలుగుదేశం జిప ఛేర్మన్‌గా బీద రవిచంద్ర పేరు మార్మోగి పోతున్నది. ఎవరూ చెప్పకుండానే, ప్రచారం జరగకుండానే, ప్రకటన చేయకుండానే రవిచంద్ర గురించి మాట్లాడేస్తున్నారు. ఒక్క మంత్రే కాదు - సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మినహా తతిమా ఎమ్మెల్యేలందరూ అదే పేరు పలవరిస్తుండడంతో ఇంత ఆగం రేగుతున్నది. చంద్రమోహన్‌రెడ్డి చెప్పే పేరేమిటో బయటకు పొక్కడం లేదు. తాతా నాగేశ్వరరావని ఒక వూహ; చివరి వరకు సరేనంటూ, అసలు సమయానికి తాతాకు టాటా చెప్పేసి, ఇందుకూరుపేట ఏరియాలో తన రాజకీయ బలానికి కారకుడైన ఆదిశేషారెడ్డిని పైకి తెస్తాడని ఒక అంచనా!

కాంగ్రెస్ జిప ఛేర్మన్ అభ్యర్థిత్వంపై నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు ఇంకా తన అభిమతం వెల్లడించలేదు. మొన్న 20తేది ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లా కాంగ్రెస్ నేతలందరితోనూ మంతనాలు జరిపి వెళ్లారాయన. ఒక్క అంకయ్యగౌడ్ మాత్రమే ఇప్పటి వరకు బహిరంగంగా తన ఆశ వ్యక్తం చేశాడు - ఈ పదవి కోసం. తతిమా వారు తెరమరుగునే వున్నారు. రెండు మూడు రోజులలోపే నిర్ణయం జరిగిపోవచ్చు.

శ్రీ మనుమసిద్ధినగర్, నెల్లూరు

సంతపేట, మున్సిపల్ ఆఫీస్‌కు అతి దగ్గరలో శరత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా విశాలమైన రోడ్లతో, పుష్కలమైన మంచినీటి వసతిగల నివాసయోగ్యమైన ఇండ్లప్లాట్లు 11, 22, 33 అంకణములలో కలవు. సంప్రదించండి.

ప్రమోటర్స్

J.L.నారాయణ, Ph : 326729, 306203, Cell : 98490-50906

BR Ads, Ph: 332614

SMILE DENTAL HOSPITAL SUPER SPECIALITY

రమేష్‌రెడ్డి నగర్, ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, నెల్లూరు. ఫోన్: 330949

• అత్యాధునిక పరికరములతో అంతర్జాతీయ ప్రమాణాలు గల వైద్యసేవలు. • అనుభవజ్ఞులైన పూర్తికాల వైద్యుల బృందం. • పేషెంట్ సంరక్షణతో పూర్తిగా అంకితం. • 50 రూ. చెల్లిస్తే జీవితాంతం ఉచితంగా పళ్లకు ఏ సమస్య లొచ్చినా చూసే ఏర్పాట్లలో భాగంగా కన్సల్టేషన్ కార్డును ప్రవేశపెట్టబడినది.

స్పెషల్ ప్రత్యేకతలు :

1. ఇన్‌ట్రా ఓరల్ కెమెరా ద్వారా ఇన్‌ట్రాఓరల్ స్కానింగ్.
2. కంప్యూటరైజ్డ్ అనాలసిస్.
3. ఆర్థోడాన్షియా (వంకరపళ్లు చికిత్స).
4. కాస్మోటిక్ ట్రీట్‌మెంట్ (రంగుమారిన, గారపళ్లు చికిత్స).
5. రూట్‌కెనాల్ ట్రీట్‌మెంట్ (పన్ను తీయనవసరం లేకుండా చికిత్స).
6. ప్రోస్థటిక్స్ కట్టుడుపళ్లు (పన్ను తీయనవసరం లేకుండా)
7. పెరియోడాంటిక్స్ (చిగురు వ్యాధులకు ప్రత్యేక చికిత్స)

డా॥ M.S. రామిరెడ్డి, MDS., ఆర్థోడాంటిస్ట్ | డా॥ P.V. నరశింహరాజు, MDS., కాస్మోటిక్ సర్జన్
డా॥ P.V. చంద్రశేఖర్, MDS., ఓరల్ & మ్యాక్సిలో ఫేషియల్ సర్జన్ | డా॥ K. రాఘవేంద్రరెడ్డి, MDS., పెరియోడాంటిస్ట్
డా॥ వరేంద్రనాథ్, B.D.S., | డా॥ K. అజిత రెడ్డి, B.D.S.,

పరు మా స్నేహితుల్లారా

ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ అనుకుంధ సన్నిధి "మైత్రి డెంటల్ హాస్పిటల్" దొవని దిబ్బ, వేదాయపాళెం, నెల్లూరు.

మేనేజింగ్ డైరెక్టర్ : డా॥ జి. కిరణ్

స్కూల్స్ యూనిఫాం

ప్రముఖ కంపెనీలకు చెందిన
జిల్లాలోని అన్ని
స్కూల్స్ యూనిఫా౦, స్కూలు బ్యాగ్స్
అత్యంత తక్కువ ధరలకు లభించును
చుడీదార్లపై అత్యంత తగ్గింపు ధరలు



చందన బ్రదర్స్
లేడీస్ & జంట్స్ క్లాత్ షోరూమ్
జి.టి. రోడ్, ఫోన్ : 323420
నెల్లూరు

ALL BANK CARDS ACCEPTED

Raji Ads, Ph: 324110

అల్లు అరవింద్

మొదటి పేజీ కొరవ

దురుద్దేశంతోనే ఈ వార్త ప్రచురించలేదని; జరిగిన సంఘటన పూర్తిగా యథార్థమని మేము నమ్ముతున్నాము కాబట్టి దానికి క్షమాపణ చెప్పవలసిన అవసరం లేదని స్పష్టంగా విన్నవించినప్పటికీ ఆ సినీజీవులలో తలికిపాటు తగ్గలేదు.

మొన్న శనివారం రాత్రి, నెల్లూరులోని చిరంజీవి అభిమాన సంఘం నాయకుడొకడికి అరవింద్ ఫోన్ చేశాడట. "మా అభిమాన హీరో పరువును కడిగిపారేస్తున్న జమీన్‌రైతును వూరికి వదిలి పెట్టడం బాగా లేదు. అందరూ కలిసి ఆ పత్రికాఫీసుపై దాడి జరిపి, చిరంజీవితో పేచీ పెట్టుకొంటే ఏమి జరుగుతుందో వారికి తెలిసేటట్లు చేసి రండి" అని హుకుం జారీ చేశాడట. ఆ అభిమాన సంఘాధ్యక్షుడు - ఆ పని మా వల్ల కాదు సార్ అని చేతులెత్తేయడంతో అరవింద్‌గారికి ఆగ్రహం కట్టలు తెంచుకున్నదట. 'నేను చెప్తుంటే మీకెందుకు భయం, మీ ఎస్‌పి., డిఎస్‌పిలెవరో వారి పేర్లు, ఫోన్ నంబర్లు ఇవ్వండి. మీరేమి చేసినా పోలీసులు జోక్యం చేసుకోకుండా చిరంజీవి చూసుకుంటాడు. హైదరాబాద్ పెద్దల చేత ఫోన్ కొట్టిస్తాడు; ఇంత నపుంసకులు చిరంజీవి అభిమానులంటే మాకు సిగ్గుగా వుంది" అని గద్దించాడట. అప్పటికీ ఆ అభిమాన కిశోరానికి ధైర్యం చిక్కలేదు. ఇక ఇతడితో లాభం లేదని, కర్నూలు జిల్లా నుంచి ఎవరో ప్రసాద రావట - అతడ్ని నెల్లూరుకు పంపారు. అతగాడు మండీ మార్బలంతో నెల్లూరులో దిగి, పరిస్థితులు అధ్యయనం చేసి, విజయవాడ నుంచి కరుకైన జనాన్ని దింపితే తప్ప స్థానికంగా గుంపును పోగేయడం వీలయ్యేటట్లు కన్పడడం లేదని చిరంజీవికి నివేదించాడట. ఎంత ఖర్చయినా ఫర్వాలేదు - వారిని పిలిపించి, మరొకసారి మన మీద వార్తలు వ్రాసే ధైర్యం జమీన్‌రైతుకు మిగలకుండా, గట్టిగా బుద్ధిచెప్పి రండి - అని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట చిరంజీవి, అల్లు అరవింద్‌లు.

ఏమిటీ తమాషా? పత్రికలంటే అంత చులకన అయిపోయిందా ఈ సినీమాయగాళ్లకి? దాడులు, ధ్వంసాలు చేస్తామని బెదరించడానికి ఇదేమైనా సినిమా షూటింగనుకొంటున్నారా? సమాజంలో ఒక స్థాయి, అంతస్తు కల్గిన వారు వ్యవహరించవలసిన తీరేనా ఇది?

ఇంతకూ ఇటు చిరంజీవి కాని, ఆయన తరఫున వకాల్తా పుచ్చుకొన్న అల్లు అరవింద్‌కాని జమీన్‌రైతు మీద ఉక్రోషపడడం తప్ప - తమ ఇంటి స్థలం దురాక్రమణకు గురికాలేదని కాని; దాన్ని విడిపించుకోవడం చేతగాక తెగనమ్ముకున్నామని కాని; పవన్ కల్యాణ్‌కు శృంగభంగం జరగలేదని కాని చెప్పడం లేదు. మేము వ్రాసిన వార్తలో ఏది అసత్యమో చెప్తే - అది నిజంగా అబద్ధం అయితే - వారి వివరణ ప్రచురించడానికి మాకే అభ్యంతరం లేదు. అంతే తప్ప దాడులు చేస్తాము, గూండాలను పంపుతాము అని బెదరిస్తే - వారిని చూసి జాలిపడడం తప్ప మేము చేయగల్గింది ఏదీ లేదు.

చంద్రయాగం

మొదటి పేజీ కొరవ

హేతువాద దృక్పథం కల్గిన వాడని పేరుంది. అయితే ఇప్పుడు ఆయనా ఆ తానులో పేలికగా మారిపోయాడు.

చంద్రబాబు జాతక చక్రంలో కొన్ని గ్రహాలు గతి తప్పాయని, వాటిని దారిలో పెట్టుకోకుంటే పదవీ గండం తప్పదని ఎవరో జ్యోతిష్యుడు భయపెట్టాడట. దానికి విరుగుడుగా జరపాల్సిన పూజలో ఒక దున్నపోతును బలి చేయాలని సూచించాడట. అయితే అటువంటి బలులు చేస్తే ఎంత గుంభనంగా వ్యవహరించినా గుట్టు రట్టవుతుందని భయపడిన ముఖ్యమంత్రి - బంగారు పలకపై దున్నపోతు బొమ్మ చెక్కించి, గోదావరి జిల్లా నుంచి పిలిపించిన బ్రాహ్మణుడొకరికి దాన్ని దానమిచ్చి, ఆ లాంఛనం పూర్తి చేసినట్లు నమ్మకమైన వార్త. ఇందు కోసం జూబిలీహిల్స్‌లోని ఆయన గృహంలో మూడు రోజుల పాటు యాగం నిర్వహించారు. అరడజను మంది రుత్విక్కులు అందులో పాలు పంచుకున్నారు. పదవి పోతుందనే భయం రాజకీయవాదుల నెంత కలవరపరుస్తుందో చూడండి!

లంచాల ఖిజానా

కవ పేజీ కొరవ

గ్రామంలో మంచినీటికై ప్రజలు గత నెలరోజులుగా పడరానిపాట్లు పడుతున్నారు. గ్రామంలో పదిళ్ల క్రితమే ట్యాంకు కట్టారు. ట్యాంకుకు నీటిని పంపింగ్ చేసే మోటార్లు మే నెలలో కాలిపోయాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు కూడా తెలియజేశారు. 1తేది జరిగిన జన్మభూమి గ్రామసభలో ఈ విషయాన్ని నేరుగా అధికారి దృష్టికి తీసుకవెళ్లినా ఫలితం కానరాలేదట. జిల్లాలో వేసవిలో నీటి సమస్యను లేకుండా చేస్తామని ప్రకటించిన అధికారులు కనీసం మోటార్లు కూడా రిపేరు చేయించకోపోతే ఎలా?

తప్పుడు కేసు బనాయించారు!

తనపై పొదలకూరు ఎస్‌ఐ రవికిరణ్ తప్పుడు కేసు బనాయించి అరెస్ట్ చేశాడని పొదలకూరు మండలం విరవూరు గ్రామస్తుడు గొట్టిగుండాల రమణారెడ్డి వాపోతున్నారు. విరువూరు గ్రామానికి చెందిన వెంకట రమణారెడ్డికి తన పొలంలో పండిన చెరకు తోలుకునేందుకు, తన పొలం నుంచి దారి ఇచ్చినందుకు ప్రత్యర్థులు గొట్టిగుండాల పెంచలరెడ్డి, వేణుగోపాలరెడ్డి, కొల్లి రాజగోపాల్‌రెడ్డి, లీలామోహన్‌రెడ్డి, రమణారెడ్డి కక్షబూనారట. ఎస్‌ఐను డబ్బుతో ప్రలోభ పెట్టడం వల్ల 15తేది రమణారెడ్డి పొలంలో వుండగా ఒక పథకం ప్రకారం అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఈ విషయమై ఎస్పీగారు, శ్రీనివాసరెడ్డికి కూడా రమణారెడ్డి ఫిర్యాదు చేశారు. విరువూరు రచ్చల గ్రామం; ఎస్పీ ఈ వ్యవహారాన్ని కాస్త తీరిగ్గా విచారణ చేయిస్తే గ్రామంలో జరిగిన పలు వివాదాస్పద సంఘటనలు బయటకు వస్తాయి.

బూరెల బుట్ట

మొదటి పేజీ కొరవ

జరిగిపోయింది. దాన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు తెలంగాణా ప్రజలను బుట్టలో వేసుకోవడానికి ఆయన పడిన తాపత్రయం ఎంతో! ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కలలోని మాట అని ఆయనకు తెలుసు. దాదాపు రెండు వందల మీటర్ల ఎత్తుకు గోదావరి నీటిని పంప్ చేయడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. అందుకు ఒక్కొక్కటి లక్ష హార్స్ పవర్‌కు మించిన మోటార్లు పెడితే తప్ప సాధ్యం కాదట. అటు పంటివి ప్రపంచంలో ఎక్కడా ఎవరూ తయారు చేసి ఎరుగరట. అది సాధ్యమో కాదో ఏ నిపుణుడు తేల్చి చెప్పలేదు. అయినా పరే - హెలికాప్టర్‌లో ఒక్కడివెళ్లి, పునాది రాయి వేసివచ్చారు ముఖ్యమంత్రి. ఆ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయిపోతుందనే నమ్మకం కల్గించాడు. ఇంత పచ్చిగా జనాన్ని దగా చేయగల మొనగాడు ఈ భూ ప్రపంచంలో వేరొకడు వుంటాడా చెప్పండి?

ఇప్పుడు చెప్పదలచుకొన్నది అది కాదు - సాక్షాత్తు ముఖ్యమంత్రికే రాజకీయ జ్వరం తెప్పించిన ప్రత్యేక తెలంగాణా ఉద్యమం చివరకు ఆయనకు వరంగా మారుతున్నదన్న వీసపు వార్త పాఠకులకు విన్పించడమే ప్రస్తుతాంశం.

పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఎట్లా వుండబోతున్నాయి అనే అంశంపై ఆయన ఒక సర్వే జరిపించాడు. ప్రతి ఎన్నికల ముందు ఇటువంటి ఒపినీయన్ పోల్ నిర్వహించడం ఆయనకు అలవాటే. ఈసారి సర్వే సమస్తం ఆయనకు అనుకూలంగా వచ్చింది.

తెలంగాణా ఉద్యమ ప్రభావం తెలంగాణాలో కంటే ఆంధ్రలో అధికంగా వుందన్నది సర్వే సారాంశం. పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు వంటి ఆంధ్ర జిల్లాల రైతాంగం తమ సరిహద్దులలోని ఖమ్మం, నల్గొండ వంటి తెలంగాణా జిల్లాలలో వ్యవసాయ భూములు కొని, ఆస్తులు పెంచుకున్నారు. ప్రత్యేక తెలంగాణా ఏర్పడితే వాటికి ముప్పు వస్తుందన్న భయం వారిలో వుంది. చంద్రబాబు బలహీనపడితే వేర్పాటు ఉద్యమం బలవత్తరం అవుతుందన్న భయంతో ఆంధ్ర జిల్లాల ఓటర్లు రేపటి ఎన్నికలలో తెలుగుదేశాన్ని మూకుమ్మడిగా వరించబోతున్నారని సర్వే తేల్చి చెప్పిందట. మరొక ప్రక్క తెలంగాణా జిల్లాలలోనూ - చంద్రశేఖరరావు పార్టీ చీల్చే ఓట్ల వల్ల తెలుగుదేశం కంటే కాంగ్రెస్‌కు ఎక్కువ నష్టం అని తేలిందట.

తంతే బూరెల బుట్టలో పడడం అంటే ఇదే కదా? *

నెల్లూరుముచ్చట్లు

7వ పేజీ కొరవ

పదవీ విరమణ సన్మానసభ

పదవీవిరమణ చేసిన నెల్లూరు కెపిఆర్ స్కూల్ హెడ్మాస్టర్ బి.వి.చలపతి సన్మానసభ 15తేది స్కూల్ ఆవరణలో జరిగింది. డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఆర్.హరనాథరావు అధ్యక్షతన జరిగిన సభలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొని బి.వి.చలపతిని సన్మానించి, ఆయన చేసిన సేవలను ప్రస్తుతించారు.

పూండ్ల వెంకురెడ్డి సాయం

నెల్లూరు బాక్‌లో పారిశుధ్య పనులు మరింత మెరుగుపర్చను పూండ్ల వెంకురెడ్డి తన పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్ తరఫున 10 చెత్త ఎత్తే రిక్షాలను ఇచ్చారు. వీటిని 16తేది మునిసిపల్ ఛైర్మన్ అనూరాధ ప్రారంభించారు. వెంకురెడ్డి ట్రస్ట్ ఇప్పటికే వాలుగు ఉచిత మంచినీటి ట్యాంకర్లను మునిసిపాలిటీకి ఇచ్చింది. మంచి పనులు చేస్తున్న వెంకురెడ్డి అభినందనీయుడు.

● శ్రద్ధాంజలి ●



ఆర్. సుబ్బారెడ్డి గారు

M.A.,B.Ed.,
Retd. Principal - VR College, Nellore
మరణం : 14.6.2001

నాలాంటి వారిలెందరిలోనో తనయింట ఉచిత వసతి, భోజన, విద్యా సదుపాయాలను కల్పించిన మానవతామూర్తి.
మీ పవిత్రాత్మకు చిరశాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

జి. మునుస్వామిరెడ్డి
రిటైర్డు ఫార్మసిస్టు
32/1708, కిసాన్‌నగర్,
మైపాడురోడ్డు, నెల్లూరు

అల్-హుదా పాలిటెక్నిక్ - నెల్లూరు
(Recognised by A.I.C.T.E., and Govt. of A.P. by G.O.Ms.No.44/94)
అల్-హుదా నగర్, చిల్డ్రన్స్ పార్కురోడ్డు, హోసన్నా చర్చి దగ్గర, నెల్లూరు. ఫోన్: 320637

ADMISSION NOTIFICATION FOR 2001-2002



2001-2002 సంవత్సరమునకు ఈ క్రింద పేర్కొనబడిన డిప్లొమో కోర్సులలో చేరుటకు SSC లేక తత్సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులైన ముస్లిం అభ్యర్థుల నుండి అప్లికేషన్లు కోరబడుచున్నవి. Non-Muslims కు కూడా సీట్లు కేటాయించబడును. వారు CEEP-2001లో అర్హత పొంది వుండవలెను.

ADMISSIONS ARE IN PROGRESS

DIPLOMA COURSES OFFERED
1. Automobile 2. Mechanical
3. Electronics 4. Computers 5. Electrical


అడ్మిషన్లు పొందగోరువారు వెంటనే ప్రిన్సిపాల్‌గారిని ఆఫీసు నందు కలుసుకోవచ్చును.

వివరాలకు: బ్రాంచి ఆఫీస్: అల్‌హుదా పాలిటెక్నిక్ C/o వివేకానంద ఇన్‌స్టిట్యూట్, 16/11/240, పాగోట, నెల్లూరు. ఫోన్: 327702.

ప్రిన్సిపాల్
డా. సయ్యద్ అక్రం మొహిద్దీన్
గాంధీది, చిన్నబజార్, నెల్లూరు.1
Ph: 0861-325786, 305786

కరస్పాండెంట్
S.M. Shaida, BA.,B.L.,
శ్రీ రంగరాజపురం, S.H. పేట, నెల్లూరు.2
Ph: 0861-324013 (O), 324524(R)

CONGRATULATIONS



C. RAM KIRAN

Who secured 29th Rank in
EAMCET 2001 (Medical) in First attempt.
Old student of our school,
stood First in X Class secured
20th Rank in A.P.R.J.C. studied
Intermediate in Narayana Junior College.
We also congratulate his grand father
Dr. C.R. REDDY
and his parents
Dr. C.J. REDDY & Dr. C. ROHINI

Principal, Staff & Students
Chillakur Anilkumar Memorial
(C.A.M.) E.M. High School
GUDUR

GIRIADS GUDUR Ph 51.00

మంచినీళ్లివ్వండి మహాప్రభో!!



10 కోట్ల వ్యయంతో అల్లూరు మండలానికి మంచినీటిని సరఫరా చేసేందుకు రూపొందించిన సమగ్ర మంచినీటి పథకానికి శంఖుస్థాపన చేస్తున్న ఇర్లమంత్రి ఆదాల ప్రభాకర రెడ్డి, చిత్రంలో బీద రవిచంద్ర, అశోక్‌కుమార్ రెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, సీతారామిరెడ్డి వున్నారు.

కావలి ప్రజ మొర

ఈ సంవత్సరం ఎండాకాలం ప్రారంభం నుంచి కావలి ప్రజల గొంతులు ఎండిపోతున్నాయి. ఎండలు తగ్గి వాతావరణం చల్లబడ్డప్పటికీ కావలి పట్టణంలో ఒక్క బావిలో కూడా చుక్క నీరు లేదు. గత 20 సంవత్సరాలలో యించ తీవ్ర నీటి ఎద్దడి కావలి ఎదుర్కొన్న దాఖలాలు లేవు. ప్రతి రోజూ పట్టణంలోని ఏదో ఒక వార్డులో, ఏదో ఒక వీధిలో మహిళలు బిందెలతో యుద్ధానికి దిగుతున్నారు. అధికారుల అసమర్థతకు తోడు రాజకీయ నాయకుల మధ్య వున్న వైరం కావలి ప్రజలను చీటు తెస్తోంది. కావలి చెరువునీరు పదలాలని రెండు నెలల నుండి మొత్తుకుంటున్నా పట్టించుకునే నాధుడు లేడు. కావలి చెరువుకు సోమశిల నుంచి నీరు రప్పించలేక పోవడంతో ఎమ్మెల్యే వేణుగోపాలరెడ్డి తీవ్ర నిరసనలను ఎదుర్కొంటున్నారు. వేసవికాలం ముగుస్తున్న దశలో కూడా కావలి పెద్ద చెరువుకు చుక్క నీరు అందక పోవడంతో భూగర్భజల మట్టం పెరగక బావులన్నీ బావురు మంటున్నాయి. గత నెలలో అధికారుల సమీక్షా సమావేశం, నీటి ఎద్దడిపై జరిగిన ప్రత్యేక సమావేశం

తొరవ 10వ పేజీలో

మహిళాభివృద్ధే ధ్యేయం

జిల్లావార్తలు

వచ్చే అయిదు సంవత్సరాలలో మహిళల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని ఇర్లమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి చెప్పారు. మంత్రి ఆదివారం బుచ్చి కళ్యాణ మండపంలో జరిగిన పొదుపులక్ష్మి గ్రూపుల సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు అనేక ఉద్యమాలలో పాల్గొని తమ సత్తా నిరూపించుకొన్నారు. అదే పంథాను నేటి మహిళలు పొదుపులక్ష్మి గ్రూపుల పనితీరులో కూడా నిరూపించుకోవాలని సూచించారు. గతంలో కొందరు మహిళలు బయటకు రావాలంటే జంకేవారని, నేడు ఆ పరిస్థితి లేదని అందుకు కారణం ప్రభుత్వం మహిళలకు చేపడుతున్న పథకాలే కారణమన్నారు. ప్రతి డ్వాక్రా మహిళా సమాజ అభివృద్ధికి తోడ్పాటు నందించాలని ఆదాల పిలుపు నిచ్చారు. మహిళలు ముందుకు వస్తే పక్కా గృహాలు మంజూరు చేసి వాటి నిర్మాణ బాధ్యత కూడా వారికి యిస్తామని చెప్పారు. జిల్లా పార్టీ కార్యదర్శి బీద రవిచంద్ర మాట్లాడుతూ ఇప్పటికే అల్లూరు, బోగోలు, బిట్రగుంట ప్రాంతాలలో పొదుపులక్ష్మి గ్రూపుల సమీక్షా సమావేశాలు జరిగాయని చెప్పారు. ప్రతి ఒక్కరి అభివృద్ధి వెనుక ఒక మహిళ ఉన్నట్టు తెలుగుదేశం అభివృద్ధి వెనుక డ్వాక్రా మహిళలు నిలవాలని కోరారు. కావలి ఆర్డీఓ మస్తానరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు గోవర్ధన రెడ్డి మాట్లాడారు. అనంతరం ఆదాల ఛారిటబుల్ ట్రస్ట్ తరపున 28 మంది మహిళలకు కుట్టుమిషన్లు ఉచితంగా ఆదాల ప్రభాకరరెడ్డి చేతుల మీదుగా పంపిణీ జరిగింది. 15లక్షల వ్యయంతో చేపట్టి రేబాల లింక్ రోడ్డు నిర్మాణానికి మంత్రి ఈ సందర్భంగా శంకుస్థాపన చేశారు.

పిల్లల డబ్బు కాజేశారు

చిన్న పిల్లలు దాచుకున్న డబ్బును

తొరవ 10వ పేజీలో

ఈ ఖిజానా లంచాల జమానా

పొదలకూరు సబ్‌ట్రెజరీ కార్యాలయం అవినీతి నిలయంగా మారింది. ప్రతి నెల మొదట్లో జీతాల బిల్లులు మార్చుకొనేందుకు వెళ్లే వుద్యోగులతో పాటు, వివిధ రకాల చెక్కులు మార్చుకొనేందుకు వెళ్లిన వారు సిబ్బంది నిర్ణయించిన రేటు ముట్టజెప్పాల్సిందే. డ్రా చేసుకొనే మొత్తంలో ట్రెజరీ సిబ్బందికి పది శాతం మేర ముట్టజెప్పనిదే బిల్లులు పాస్‌చేయడం లేదట. ఎవరైన ఇదేమిటని ప్రశ్నిస్తే ఉన్నతాధికారులకు సైతం తాము వాటా ఇస్తామని, దిక్కున్న చోట చెప్పుకోమని సిబ్బంది చెబుతున్నారట. కలెక్టర్ గారు ఒకసారి పొదలకూరు ట్రెజరీ విషయాన్ని పరిశీలించండి.

అల్లూరుకు నీటి సమస్య తీరుతుందా?

సముద్ర తీరానికి దగ్గరగా వుండడం వల్ల అల్లూరు మండల పరిధిలోని అల్లూరుటౌన్, ఇస్కపల్లి, గోగులపల్లి గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తీవ్రంగా వుంటుంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు 17ఏళ్ల క్రితం జక్కా వెంకయ్య ఎమ్మెల్యేగా వుండగా, అల్లూరు చెరువులో సమగ్ర మంచినీటి పథకానికి ప్రణాళిక తయారు చేయించారు. ఆ తర్వాత విష్ణువర్ధన్‌రెడ్డి, మళ్లీ జక్కా వెంకయ్య ఎమ్మెల్యేలు అయినా పథకం కార్యరూపం దాల్చలేదు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి మంత్రయ్యాక ఈ పథకం ముందుకు కదలింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకానికి

పొదలకూరు ట్రెజరీలో విచ్చలవిడి అవినీతి

10కోట్లు మంజూరు చేశారు. 19తేది అల్లూరులో ఈ పథకానికి ఇర్లమంత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అదే విధంగా అల్లూరు రోడ్ల అభివృద్ధికి అల్లూరీయుడు ఎమ్మో పర్వతనేని ప్రభాకర్‌రెడ్డి కేటాయించిన 85లక్షల నిధులతో రోడ్ల నిర్మాణపు పనులు కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణా జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన సభలో ఇర్లమంత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల రోడ్లను అభివృద్ధి చేసేందుకు పంచాయతీరాజ్ శాఖ సుమారు 13కోట్లు, రోడ్లు భవనాల శాఖ నుంచి 10 కోట్లు మంజూరయ్యాయన్నారు. గ్రామీణ సడక్ యోజన క్రింద కొన్ని కోట్ల రూపాయలు, మంచినీళ్ల పథకాలకు కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు 40కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. ఎమ్మో డాక్టర్ రాజేశ్వరమ్మ మాట్లాడుతూ ఇస్కపల్లిలో లైట్‌హౌస్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందన్నారు. తనది కూడా అల్లూరు నియోజకవర్గం అయినందున తన కోటాలో మరికొన్ని నిధులు మంజూరు చేస్తానన్నారు. సభకు అల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు అల్లంపాటి సీతారామిరెడ్డి అధ్యక్షత వహించారు. పార్టీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, బీద రవిచంద్ర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేలటూరులో నీటికి కటకట

ముత్తుకూరు మండలం నేలటూరు

తొరవ 8వ పేజీలో

అశ్రుతర్పణం



పల్లంరెడ్డి శేషారెడ్డి గారు

జనవం: 4.9.1947

మనసున్న మంచి మనిషి, మా తండ్రి

పల్లంరెడ్డి శేషారెడ్డి గారు

ముదివర్తిపాళెం

14.6.2001 తేది బేస్తవారం అకస్మాత్తుగా స్వర్గస్తులైరి.

వారికి దైవసన్నిధిలో చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ అశ్రుతర్పణం అర్పిస్తున్నాము.

వారి ఉత్తరక్రియలు

27.6.2001 తేది బుధవారం నిలుపు

